
# మార్గదర్శులు

**దొరవేటి**



**"ఒరేయ్! ఇంతకంటే ఆత్మహత్య మేలురా. అట్లాగైతే కనీసం మన కుటుంబానికీ, పిల్లలకూ ఆర్థిక సహకారం దొరికేది. మనకీ బాధ తప్పేది. ఆత్మాభిమానం చంపుకొని ఇలా అడ్డమైన పనులూ చేయడం... నా వల్లగాదురా!" రాజు కళ్ళలో నీళ్ళు. గొంతు పూడుకుపోయింది దుఃఖంతో.**

"రాజూ! మరీ అంత బేజారైపోకురా. ఇది మనకు పర్మినెంట్ ఉద్యోగమా? తొందరలోనే మరో పని చూసుకుందాం. ముందు మనం బతకాలు. తర్వాత సంపాదించాలి. అప్పులు తీర్చాలి. జాగ్రత్తపడి మళ్ళీ బతుకు దిద్దుకోవాలి. మళ్ళీ బతకాలంటే ఇట్లా చస్తూ బతకడం తప్పనిసరి." సర్దిచెప్తూ స్వాంతన పలికాడు సుధీర్.

"ఇట్లా ఎంగిళ్ళెత్తడం... ప్లేట్లు కడగటం...ఛ! రేపే నేనెళ్ళిపోతా!" ఓ నిర్ణయానికొచ్చినట్లు అనేశాడు రాజు.

"ఎక్కడికెళ్తావ్? నీ కోసం రోజులు లెక్క పెడ్తూ డబ్బులు పంపిస్తావని నీ వాళ్ళెంతగానో చూస్తుంటారు. అప్పులవాళ్ళు గోతికాడి నక్కల్లా నీరాక కోసం ఎదురుచూస్తుంటారు... ఎట్లా వెళ్తావ్? ఏం చేస్తావ్...?" సూటిగా అడిగాడు సుధీర్.

ఆలోచనలో పడిపోయాడు రాజు.

ఇద్దరిదీ కరీంనగర్ జిల్లాలో ఓ మారుమూల గ్రామం – రాచపల్లి. పోయిన సంవత్సరం పత్తి మేలు చేస్తుందని పెట్టుబడి పెడ్తే అకాల వర్షాలు దెబ్బతీస్తే, వచ్చిన పత్తికి సరైన రేటు లేక తెచ్చిన అప్పుకు వడ్డీకి సరిపడే పైకమైనా రాలేదు – రాజుకి. సుధీర్ మిరపతోట బతుకులో కారం మిగిల్చింది. ఇద్దరూ తమకున్న కాస్త తరిలో అన్నపూర్ణలాంటి వరినాటితే వడగండ్ల వానొచ్చి కడగండ్ల పాల్జేసిపోయింది– సరిగ్గా చేతికొచ్చే సమయానికి.

అక్కడే వుండి, ఇంకా కష్టాల పాలవడం ఇష్టంలేక, ఆత్మహత్య చేసుకోవడం పిరికితనమని, బతకడంలోనే మన ధైర్యం కనిపిస్తుందని ఒకరికొకరు ధైర్యం చెప్పుకొని, నమ్ముకున్న వాళ్ళ బతుకులు నిలబెట్టేందుకు ఏదైనా పని చేద్దామని హైదరాబాద్‌ను ఆశ్రయించారు. దిగితేగాని లోతు తెలియదన్నట్లు అనుభవంలోకి వచ్చాక తెలిసింది. అక్కడ పని సంపాదించడం అంత తేలిక కాదని.

"అడ్డా"ల గుంపులో నిలబడితే మేస్త్రీలు వీళ్ళు కొత్తవాళ్ళని పట్టించుకోలేదు. అందులోనూ ఎక్స్‌పీరియన్సులూ అవసరమయ్యాయి. ఆశ్రిత పక్షపాతాలు ఎక్కువున్నాయి. ఓ దిక్కుమాలిన మేస్త్రీ చక్కగా వారం రోజులు పనిచేయించుకుని, ఆపై మూడు రోజులు తిప్పించుకొని, తలా రెండొందలిచ్చి చేతులు దులిపేసుకున్నాడు. ఫుట్‌పాత్ మీద తల దాల్చుకోవాలన్నా, రైల్వేస్టేషన్‌లో పడుకోవాలన్నా పోలీసులూ, పోటీదారులూ ఎక్కువే. చివరకు ఓ హోటల్లో క్లీనర్స్‌గా చేరారు ఇద్దరూ.

పదిమందికీ అన్నం పెట్టే చేతుల్తో ఎంగిలి కంచాలెత్తుతూ, అంట్లు తోముతూ, కడుగుతూ, తుడుస్తూ గడపటం చాలా అవమానంగా వుంది. అది చాలదన్నట్టు తమ మౌనాన్ని అపార్థం చేసుకున్న సాటివారు తమని ఏ జైల్లోంచో పారిపోయి వచ్చిన దొంగల్నీ, ఖూనీకోరుల్నీ చూసినట్టు చూడటం మరింత బాధాకరంగా

వుంది. రాజుది మరీ సున్నితమైన మనసు కావడంతో తట్టుకోలేకపోతున్నాడు.

హోటల్ బిల్డింగ్ టెర్రస్ మీద ఇద్దరూ పడుకున్నారు. కాని, నిద్రపట్టడం లేదు. రాజు వాలకం సుధీర్‌కి ఆందోళన కల్గిస్తూంటే నచ్చజెప్పడానికి ప్రయత్నించాడు – సుధీర్.

పాండవులంతటివాళ్ళు అజ్ఞాతవాసంలో రకరకాల పనులు చేశారని, రాణాప్రతాపంతటి మహారాజు అనేక కష్టాలు అనుభవించాడని అతనికి తెలిసిన ఉదాహరణాలెన్నో చెప్పాడు. చివరకు – "నువ్వు మళ్ళీ రాచపల్లి కెళ్ళినా అక్కడ చేయగలిగింది లేదు. ఉన్న పొలం తాకట్టు పెట్టేశావు – వ్యవసాయం చేసే అవకాశం లేదు. ఇక్కడ ఎవ్వరికీ తెలియకుండా ఈ పని చేసేందుకే కష్టపడిపోతున్నావు. అక్కడ కూలీగా, అప్పులవాళ్ళ మధ్య మనం మన లేమురా..." అంటూంటే పక్కన రాజు గురక వినిపించసాగింది.

"అమ్మయ్యా! వీడు నిద్రపోతున్నాడు. అంటే మనసుకు ప్రశాంతత సమకూరినట్లే..." అనుకుంటూ తనూ నిద్రకుపక్రమించాడు.

కాని, రాజు నిద్రపోవడంలేదని, అది కేవలం నటన అని సుధీర్ గ్రహించివుంటే పరిస్థితి మరోలా ఉండేది.

❀ ❀ ❀

జమ్మికుంట చేరేదాకా ఏమీ అనిపించలేదు కానీ, జమ్మికుంటలో తమ ఊరికెళ్ళే జీపులో కూర్చున్న తర్వాత తను చేస్తున్నది తప్పేనేమోనన్న అంతర్మథనం మొదలైంది రాజులో. జీపు బయలుదేరింది. ఆలోచనలు నేపథ్యంలోకి పరుగెత్తాయి.

"నా పెళ్ళి గురించి నువ్వేమీ రంధి బెట్టుకోకు నాయనా. దొరోళ్ళ అమ్మాయి ముప్పైయేండ్లకు పెళ్ళి చేసుకున్నది. ఆ లెక్కన నాకింకా పన్నెండేళ్ళ టైమున్నది. కనీసం అయిదారేండ్లదాకా ఆ సంగతే ఆలోచించకు. రెండేండ్లు పోతే నేను కూడా ఏదైనా ఉద్యోగంలో చేరి సంపాదిస్తా..." డిగ్రీ ఫస్టియర్‌లో ఉన్న కూతురు సౌజన్య తనను సముదాయించే ప్రయత్నం చేసింది.

"నాయనా! నా చదువుకోసం గూడా ఖర్చెక్కువైతున్నది. ఈ సంవత్సరంతో చదువు మానేస్తా. నువ్వేం కష్టపడొద్దు. ఈ వయసులో నువ్వు హైదరాబాద్‌లో ఏం పనిజేస్తవ్? పదిహేను రోజులైతే నేనే హైదరాబాద్ పొయ్యి ఏదన్న పనిజూసుకుంట." కొడుకు సుమంత్ తన హైదరాబాద్ ప్రయాణాన్ని అడ్డుకోబోయాడు.

"చిన్నపిల్లలిద్దరు గూడా పెద్దవాళ్ళైరి. అందరమూ గలిసి జమ్మికుంటలోనే ఉందాం. నేను గూడా ఏదన్నా హాస్టల్లో పని వెతుక్కుంటా. పెద్దవాళ్ళిద్దరూ కాలేజీల కెల్తరు. చిన్నోళ్ళని ఏదన్నా హాస్టలో చేర్పించుదం. మీరు రాచపల్లికి వస్తూ – పోతూ వ్యవసాయం పనులు జూసుకోవచ్చు." భార్య నాగమణి సలహా ఇవ్వజూచింది.

"నేను గూడా పనికెల్తా నాయనా...!" పన్నెండేళ్ళ కొడుకు ప్రమోద్ నోట మాట పూర్తిగాకుండానే చెంప "ఛెళ్" మంది.

"ఏందిరా? అప్పటినుంచీ జూస్తున్న. నన్నంత చేతగాని యెదవననుకుంటున్నార్రా మీరంతా? ఈ రాజు ఎప్పటికైనా రాజేరా! సచ్చినా, బతికినా మారాజేరా! మిమ్మల్నెట్లా బెంచుకోవాల్నో, ఎట్లా జూసుకోవాల్నో నాకు మీరేమీ జెప్పనవసరం లేదు..." అంటూ అందరి కన్నీళ్ల అడ్డుకట్టల్నీ తప్పించుకొని సుధీర్‌ని చేరాడు.

మంచి మిత్రుడుగా సుధీర్ ఇచ్చిన సలహా ప్రకారం పొలం తాకట్టుపెట్టి వచ్చిన డబ్బులో సగం వడ్డీలకు జమకట్టి, రెండో సగంలో కొంత తన ఖర్చులకు పెట్టుకొని, మిగతా డబ్బు ఇంట్లో ఇచ్చేసి, మిత్రునితో కలిసి హైదరాబాద్ ముఖం పట్టాడు. పదిహేను రోజులైనా కాలేదు– హైదరాబాద్‌లో ఉండలేక గోడకొట్టిన బంతిలా వెనక్కి తిరిగొస్తున్నాడు. కాని, దూరం తరుగుతూంటే వెనక్కి తిరగమని మనసు మారాం చేస్తున్నది. "ఏం మొహం పెట్టుకొని ఇంటికెళ్ళాలి? అక్కడ సుధీర్‌కు కూడా మాట మాత్రం చెప్పకుండా..."

సడెన్‌గా అతని దృష్టి రోడ్డు పక్కన మైలురాయి మీద పడ్డాయి. 'రాచపల్లి- 2 కి.మీ...' ఠక్కున జీపునాపించాడు. దిగేశాడు.

చుట్టూ చూశాడు. పొలాలన్నీ ఇప్పుడిప్పుడే పచ్చరంగు నందుకుంటున్నాయి. మొలకలు,



## తెలుగులో అమీషా బిజీబిజీ!

అమీషాపటేల్ ఇప్పుడు తెలుగులో బిజీ అయిపోయింది. 'నానీ' జయాపజయాల సంగతెలా వున్నా, ఆ సినిమా అమీషాకి తెలుగులో డిమాండ్ పెంచేసింది. 'బద్రి' సినిమాలో పవన్‌కళ్యాణ్ సరసన కనిపించినా అమీషా తెలుగుకి అంతగా ప్రాముఖ్యత ఇవ్వలేదు అనేకన్నా ఆమె పారితోషికాన్ని భరించడానికి ఏ తెలుగు నిర్మాత సాహసించలేదు. తల్లిదండ్రులతో జరుగుతున్న ఆస్తి గొడవలు, తెలుగులో పెద్ద హీరోలతో వస్తున్న అవకాశాలు చూసి ఎట్టకేలకు అమీషా ఓకే చెప్పేసింది. కత్రీనాకైఫ్‌తో తీద్దామనుకున్న నిర్మాతలు కూడా ఆమెకి బదులుగా అమీషా వైపు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. చిరంజీవితో రెండు సినిమాల్లో అమీషా ఎంపిక కావడం విశేషం. ఇలా ఉంటే మరో ఇద్దరు అగ్రహీరోలు కూడా అమీషానే తమ సినిమాలో హీరోయిన్‌గా బుక్ చేయాలని సూచించినట్లు వినికిడి!

గడ్డి పరకలు పోటీపడి పెరిగేందుకు తంటాలు పడుతున్నాయి. "మా పొలంలో ఏం పంట వేశారో?" అనుకున్నాడు. "ప్రస్తుతానికి మాది కానంత మాత్రాన దాన్ని చూసుకోకుండా ఉండగలనా? అడ్డుకోగల వాడెవ్వడు?" అని తనను తాను సమర్థించుకుంటూ..." ఇంత దూరం వచ్చాను. పొలాన్నీ, ఇంటినీ, పిల్లల్నీ చూసి పోవడమే మంచిది..." అలా తనలో తాను వితర్కించుకుంటూ, అక్కడికి చేరువలోనున్న పొలం వైపు యాంత్రికంగా అడుగులేయసాగాడు రాజు.

"లచ్చిమీ! నన్ను సచ్చిపోనియ్యే నీకు పుణ్యమత్తిది..." రాజు అడుగు లాగిపోయాయి. ఆ మాటలు వినిపిస్తున్నది చంద్రయ్య మామ వాళ్ళ గుడిసె నుండే. అది దాటితేనే తమ పొలం... చెవులు రిక్కించి విన్నాడు. అది చంద్రయ్య మామ గొంతే.

"వద్దయ్యా! నీ కాల్మొక్కుత. సత్తే ఇద్దరమూ గలిసే సత్తామయ్యా! నన్నొంటరిదాన్ని జెయ్యకయ్యా... దేవుడా...! దేవుడా...!" అది రాములమ్మత్త స్వరం. ఆమె ఏడుస్తూ అతడ్ని వారిస్తున్నట్టున్నది.

ఆపదను శంకించిన రాజు పరుగెత్తాడక్కడికి.

అతడ్ని చూసి బిత్తరపోయారిద్దరూ. వాళ్ళు తేరుకునేలోపే చంద్రయ్య చేతిలోని పురుగుల మందు డబ్బా తీసి దూరంగా విసిరేశాడు. ఏడుస్తూ కూలబడిపోయారా దంపతులు.


"దేవడచ్చినట్టచ్చినవు రాజన్నా! నీ కాల్మొకుత!" రెండు చేతులూ జోడించిందా తల్లి.

"అంతమాటనొద్దత్తా!" ఆమె రెండు చేతులూ పట్టుకున్నాడు రాజు.

"సచ్చిపోనీకె గూడ నాకు సొతంత్రం లేకుండా జేత్తివారా రాజయ్యా...!" భోరుమన్నాడు చంద్రయ్య.

వాళ్ళ మాటలు వింటే కాళ్ళ కింద భూమి కదిలినట్లైంది...

ఆ దంపతులు అరవైల్లో ఉన్నారు. కొడుకులిద్దరి పెళ్ళిళ్ళు చేశారు. మనవల్ని చూశారు. అపురూపంగా పెరగడం వల్ల కొడుకులకి చదవబ్బక, వ్యవసాయం చేసే ఓపిక లేక, తండ్రులైనా - తల్లిదండ్రులమీదే ఆధారపడి కాలక్షేపం చేస్తున్నారు. ఫలితంగా



## ప్రశ్నార్థకం

**మన నాగరికత మొదలైంది**
**నాగలితో**
**దొంగచాటుగా రావణుడు**
**నాగలిని ఎత్తుకెళ్ళినప్పుడు**
**ఎంత హైరాన పడ్డాం**
**పెద్ద యుద్ధమే చేశాం**
**అగ్గిలో కరిగించి కొత్త నమూనాతో**
**నాగలిని తిరిగి తెచ్చుకున్నాం**
**ఆటవిక జీవనంతో విసిగి**
**అలసిపోయి**
**ప్రకృతి బడిలో ఓనమాలు నేర్చుకుని**
**వత్సరాల మానవ మేధ శ్రమ ఫలం**
**నాగలి**
**ఉనికి కోసం సుఖజీవనం కోసం**
**నాగలి రైతు నీళ్ళు పరస్పరాశ్రితాలు**
**మనిషి మహోన్నతికి పునాదిరాళ్ళు**
**మనుగడకు చలువ పందిళ్ళు వేసిన**
**శ్రామికులు**
**అరక్షణం తెగని అఖండానుబంధం**
**అది**
**తరాలు గడచిన మూడుముళ్ళ**
**సంబంధం అది**
**నాగలితో రైతు కొండ్ర సాగుతూంటే**
**పంటకాల్వలై నదీజలాలు**
**పారుతూంటే**
**పుడమితల్లి పాలవెల్లి అవుతుంది**
**శ్యామాంబరియై సస్యశ్యామల**
**అవుతుంది**
**అందుకే రైతు నాగలి నీరు**
**క్షేమం క్షేమం సదా అపేక్షణీయం**
**ఉపేక్షించిన జాతి మనుగడ**
**ప్రశ్నార్థకం!**

- మునిసుందరం

ఆస్తీ - ఆదాయం తరిగిందేగాని పెరగలేదు. అవసరాలూ - ఖర్చులూ తడిసి మోపెడయ్యాయి. తండ్రి పొలం కోసం, కొడుకులు సొంతం కోసం అప్పులు చేశారు. పంటలు రాలేదు. అప్పుల బాధెక్కువైంది. డబ్బు ఎంత పనైనా చేయిస్తుందని మరోసారి ఋజువైంది -

నిన్నరాత్రి కన్నబిడ్డలు స్వయంగా ఆ తండ్రి గొంతు నులిమి చంపేసి ఆత్మహత్యాగా చిత్రించేందుకు ప్రయత్నం చేశారు. రాములమ్మ ఆ ప్రయత్నాన్నయితే అడ్డుకుంది గాని, తండ్రి గుండెలో ఆ రకంగా వాళ్ళు చేసిన లోతైన గాయాన్ని మాన్పలేకపోయింది. అది తట్టుకోలేకనే నిజంగా ఆత్మహత్య చేసుకుని కన్నబిడ్డలకు మేలుచేయాలనుకున్నాడా పిచ్చి తండ్రి. భర్త ప్రవర్తన గమనిస్తున్న రాములమ్మ అతనికి తెలియకుండా వెన్నంటి వచ్చి అడ్డుకున్నది. కాకతాళీయంగా ఆ సమయానికే తానక్కడికి చేరుకున్నాడు.

"మామా! నీవు చచ్చినంత మాత్రాన వాళ్ళు సుఖపడతారనుకోకు. నువ్వనుకున్నట్లు, వాళ్ళు కలగంటున్నట్లు నీ చావు లక్షల రూపాయల్ని సంపాదించదు. ప్రభుత్వ సహాయం ఎప్పుడందుతుందో, ఎంతందుతుందో చెప్పలేం. అందినా నీ కొడుకులు దాన్ని, సద్వినియోగం చేసుకోలేరు. అయినా ఎన్ని లక్షలిస్తే పోయిన ప్రాణం తిరిగొస్తుంది? మిమ్మల్ని నేను చూసుకుంటాను. నా వెంట రండి!"

ఆ వృద్ధ దంపతులను తన వెంట తీసుకొని బయలుదేరాడు రాజు.

❋ ❋ ❋

జమ్మికుంట నుండి రాచపల్లి వెళ్ళే బైపాస్ రోడ్డు మీద జర్రున దూసుకెళ్తున్న జీపు టక్కున ఆగింది.

"సుధీర్ మామా! నాన్న రమ్మంటాడు." స్కూటర్ మీద వచ్చి జీపు నడ్డుకున్న సుమంత్ డ్రైవర్ పక్కన కూచున్న సుధీర్ నుద్దేశ్యించి అన్నాడు.

"ఒరే సుమంత్ నువ్వా?!" మరో ఆలోచన లేకుండా జీపు దిగి స్కూటరెక్కాడు. సుమంత్ అతడ్ని ఓ పాక ముందు దింపాడు.

"బయట 'మణిరాజా హోటెల్' అనే సైన్ బోర్డుంది.



## రెండు సినిమాల్లో కరిష్మా!

ఏం జరిగిందో తెలియదు కానీ 'ముందు అనుకున్న సీరియల్లో తప్ప ఇప్పట్లో సినిమాల్లో చేయనంటూ' చెప్పిన కరిష్మా కొన్నాళ్ళ క్రితం ముంబాయి వచ్చి తనకూ సినిమాలో అవకాశమివ్వాలంటూ తనకు తెలిసిన నిర్మాతలందరికీ ఫోన్లు చేసింది. ఒక్కరన్నా సరేనంటేగా! మళ్ళీ ఢిల్లీ ఫ్లైట్ ఎక్కబోయేసరికి 'ఏం చేస్తాంలే మా సినిమాలో చేయి తల్లీ!' అంటూ ఓ ఇద్దరు నిర్మాతలు ముఖాలు వేలాడేసుకొచ్చారట. వారి ముఖాలు ఎలా ఉన్నా, వారి మాట విన్న కరిష్మా ముఖం మాత్రం చాటంతయిందట. 'మేరా జీవన్ సాథీ' అనే సినిమాలోనూ, ఇంకా పేరు నిర్ణయించని మరో సినిమాలోనూ కరిష్మాకి అవకాశమొచ్చింది. చూద్దాం ఈ ప్రౌఢ పరువాల నెరజాణ ఇప్పుడేం చూపిస్తుందో?!

"ఒరే సుధీర్! పిలుస్తుంటే అట్లా వెళ్తున్నావేందిరా?" లోపలి నుండి రాజు బయటికొచ్చి వాటేసుకున్నాడతడ్ని.

జరిగేదంతా అర్థం చేసుకోవడానికి కొంత సమయం పట్టిందతనికి.

"ఒరే! నువ్వేంటీ? ఈ హోటెలేంటిరా? నేను కలగనడం లేదుగా?" ఆశ్చర్యంలో నుండే అడిగాడు.

"కలకాదన్నయ్యా! నిజమే! రండి లోపలికి." ఆహ్వానించింది రాజు భార్య నాగమణి.

మయసభను చూస్తున్న దుర్యోధనుడిలా హోటెల్‌లోకి అడుగుపెట్టాడు సుధీర్. అక్కడ నాలుగు టేబుళ్ళు. వాటి చుట్టూ నాలుగేసి బెంచీలు ఉన్నాయి. ఆ సమయంలో కస్టమర్స్ తక్కువగా ఉన్నారు.

కమ్మటి టీ చప్పరిస్తూ రాజు చెప్పే మాటల్ని వినసాగాడు.

"హైదరాబాద్‌లో అనుభవాలు, మా ఆవిడ, పిల్లలు చూపిన ప్రేమాదరాలు, చంద్రయ్య మామ వాళ్ళ పరిస్థితి నన్ను ఈ ఆలోచన వైపు మొగ్గేలా చేశాయిరా. రెండు మూడు రోజులు మా 'నాగ' తో (భార్యను ముద్దుగా అలా పిలుచుకుంటాడు) చర్చించాక ఈ నిర్ణయానికొచ్చాను. ఊళ్ళో ఎకరం పొలం అమ్మి, ఇక్కడ 300 గజాల స్థలం కొన్నాను. ఒక పక్క మేముంటూ మరోపక్క మా యిద్దరి పేర ఈ హోటెల్ ప్రారంభించాను...."

"అదికాదురా! ఎంగిలి కంచాలు... అంట్లు..." అడ్డుకోబోయాడు సుధీర్.

"కరెక్టే అప్పుడట్లాగే అనుకున్నాను. కాని, ప్రపంచంలో ఏ పనీ తక్కువకాదని, పనిపట్ల గౌరవం లేకపోవడమే నీచమనీ అర్థమైంది. ఇంటికి అతిథులస్తే వాళ్ళ ప్లేట్లూ, అంట్లూ తీయమా? వాళ్ళ ఎంగిలి గ్లాసులు కడగమా? అక్కడ తప్పనిపించనిది ఇక్కడ తప్పెలా అవుతుంది?

"ఔను! మనం రైతులమే. శ్రమ జీవనం తెలిసినవాళ్ళం. ప్రకృతినే తల్లిగా భావించిన వాళ్ళం. ఆ తల్లే కరుణించనప్పుడు అందుకు వేరే మార్గాలాలోచించాలి కాని పిరికితనంతో పారిపోవడమో, ఆత్మహత్య చేసుకోవడమో... మూర్ఖత్వమే గదా!"

రాజును ఆరాధనగా చూశాడు సుధీర్. అతనికి ఆనందంగానూ, గర్వంగానూ ఉంది-

"మరి పొలం...."

"పొలం కూడా తాకట్టు విడిపించుకున్నాను. వ్యవసాయం పనులు ప్రస్తుతం చంద్రయ్య మామే చూసుకుంటున్నాడు."

"ఎవరు? కొత్రె చంద్రయ్య..."

"అవున్నాయనా! నేనే!" అక్కడే ఉన్న చంద్రయ్య జరిగిందంతా చెప్పాడు.

"మరి నీ కొడుకును ఏమనలేదా?"

"ఆ మేమిక్కడికొచ్చినంక నెలరోజుల కచ్చి ఊల్లె అందరు మొకాన ఉమ్మేత్తన్నారు. ఇంటికి రారి. అంటాని అడిగిండు చిన్నోడు. ఎవలకోసమో మీరెందుకు బాధపడ్తరు నాయనా అంట దండంబెట్టి పంపిచ్చిన. నా ప్రాణం కాపాడిన దేవుడు రాజన్న. ప్రాణమున్నన్ని రోజులు ఈ దేవుని కోసరం పోరాడత. సచ్చిన్నాడు ఈ పుణ్యాత్ముడు మంటిల దొక్కితే అదే నాకు పుణ్యాం!" కళ్ళు వత్తుకున్నాడు చంద్రయ్య.

"అంతమాటనద్దు మామా!" చేతులు పట్టుకున్నాడు రాజు. రాములమ్మ కళ్ళు ఆనందంతో వర్షించాయి.

